నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

బుధవారం 15 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 15, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16




## పవర్‌ఫుల్

గ్రేటర్ పరిధిలో 9 సర్కిళ్లు ఏర్పాటు

తొమ్మిదిన్నరేండ్లలో 14వేల కోట్ల వ్యయం

15





నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం జరిగిన తెలంగాణ బిల్డర్ ఫెడరేషన్ (టీబీఎఫ్) సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, హాజరైన బిల్డర్లు

# ప్రతి రోజూ నీళ్లిస్తాం

**24 గంటల తాగునీరే లక్ష్యం.. కమిట్‌మెంట్‌తో ఉన్నాం.. కచ్చితంగా చేస్తాం**

బెంగళూరును మించేలా.. హైదరాబాద్‌లో సోషల్ ఇన్‌ఫ్రా

ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్యలో సరికొత్త హైదరాబాద్

**'గతంలో 14 రోజులకొకసారి నీటి సరఫరా జరిగేది.** ప్రస్తుతం రోజు విడిచి రోజూ తాగునీటిని అందిస్తున్నాం. వచ్చే టర్మ్‌లో ప్రతి రోజూ ఇంటింటికీ నల్లా నీళ్లు ఇస్తాం.. ఎప్పుడు ట్యాప్ తిప్పినా 24 గంటలు తాగునీరు వచ్చేలా చేస్తాం.. ఇది మా కమిట్‌మెంట్.. కచ్చితంగా చేసి చూపిస్తాం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన తెలంగాణ బిల్డర్ ఫెడరేషన్ (టీబీఎఫ్) సమావేశానికి మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఓఆర్ఆర్‌కు ఆర్ఆర్ఆర్‌కు మధ్య కొత్త హైదరాబాద్ ఆవిష్కృతం అవుతుందని, ప్లాన్డ్ హైదరాబాద్‌లో భాగంగా బెంగళూరుకు మించి హైదరాబాద్‌కు సోషల్ ఇన్‌ఫ్రా పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. చైనాలో బీజింగ్ నగరానికి ఐదు రింగ్ రోడ్లు ఉన్నాయని, ఆర్ఆర్ఆర్ వస్తే మనకు మూడు రింగు రోడ్లు ఉంటాయన్నారు. ఆర్ఆర్ఆర్ అవతల మరో రింగు రోడ్డు రావడం ద్వారా రాష్ట్రం నలమూలల నుంచి హైదరాబాద్‌కి రాకపోకలు మరింత ఈజీగా ఉంటుందన్నారు. నిర్మాణ రంగ అనుమతుల్లో సింగిల్ విండో అమలు చేసి ఎన్‌వోసి లాంటి సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ ప్రగతి, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు టీబీఎఫ్ ప్రతినిధులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

**- సిటీబ్యూరో, నవంబరు 14 (నమస్తే తెలంగాణ)**

### ఆర్ఆర్ఆర్ అవతల మరో రింగు రోడ్డు

నిర్మాణ అనుమతుల్లో సింగిల్ విండో అమలు

ప్రగతి కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

తెలంగాణ బిల్డర్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు

16

షార్ట్‌సర్క్యూట్‌తోనే

### అగ్నిప్రమాదం

విద్యుత్ మోటర్ వైరింగ్‌లో సమస్య

అట్టపెట్టెలకు అంటుకొని... కెమికల్ డబ్బాలకు వ్యాపించిన మంటలు

ఘటనాస్థలిని పరిశీలించిన క్లూస్ టీమ్

50 నమూనాల సేకరణ 14

### కారులో 24 బీర్లు

ఉల్లంఘన కేసు నమోదు 14

## కొత్తకొత్తగా..

ప్రత్యేక థీమ్‌లతో పోలింగ్ కేంద్రాలు

యువత, మహిళ, దివ్యాంగుల ఓటింగ్ పెంచడమే లక్ష్యం



సిటీబ్యూరో, నవంబరు 14 (నమస్తే తెలంగాణ) : శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సరికొత్త విధానాలకు ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టింది. ఈ నెల 30న జరిగే ఎన్నికలలో 75 పోలింగ్ స్టేషన్లు ప్రత్యేకంగా నిలనున్నాయి. యువత, మహిళలు, దివ్యాంగులు ఓటింగ్ శాతం పెంపొందించే సంకల్పంతో వీరికి ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలు నెలకొల్పారు. థిమటిక్ పేరిట మహిళలు, యువత, దివ్యాంగులకు స్పెషల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లా 15 నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా మహిళా నిర్వహణలో 75 పోలింగ్ స్టేషన్లు, 15 పీడబ్ల్యూడీ చొప్పున మరొక 15 యూత్ మేనేజ్‌మెంట్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు 75 మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.



**వీర తిలకం.. విజయ హారతి**

ఉప్పల్ నియోజకవర్గం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని నార్త్ కమలా నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు - చర్లపల్లి, నవంబర్ 14